https://teluguislam.net

# ISLAM KHALIS KYA HAI?

# اسلام

## خالص کیا ہے؟

Published and Distributed By:

مركز طوبى الإسلامي التعليمي الخيري في جنوب الهند

TOOBA ISLAMIC EDUCATION & WELFARE SOCIETY, INDIA

Address: H.No. 11-20-320, New Shanti Nagar, Kashi Bugga, Warangal - 506 002 (A.P) India

FOR FURTHER INFORMATION CALL:

00966 - 53 - 320 - 3173 in Saudi Arabia 0091 - 9700 - 277 - 277 in India

E-mail: fani700@live.com; fani_abdullah@yahoo.co.uk

Printed by : ARAS TRADING CO. : 9666323211 - 9989613435

باللغة التلغو
TELUGU

# స్వచ్ఛమైన ఇస్లాం ఏమిటి?

Read QURAN for the
Solution of your Problems
Contact me for free Quran
+91 995 995 9008

https://teluguislam.net



*Islam Khalis Kya hai?*

اسلام
خالص کیا ہے؟

# స్వచ్ఛమైన ఇస్లాం ఏమిటి?

Please Feel Free to Contact for more Details :
MOHD. HUSSAIN & SONS
ISLAMIC BOOKS, AUDIO & VIDEO CENTRE
Ashoknagar, GODAVARIKHANI,
Dist. Karimnagar - 505 209.
Cell : 9959959008, 9949455740.
email : islamicbooks.gdk@gmail.com

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

## ముందుమాట

**ఇన్నల్ హమ్ద లిల్లాహి, నహ్మదుహూ వ నస్తఈనుహూ వ నస్తగ్ఫిరుహూ, వ నఊజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ సయ్యిఆతి అమాలినా, మన్ యహ్దిహిల్లాహు ఫలా ముదిల్లలహూ, వ మన్ యుద్లిలు ఫలా హాదియ లహూ, వ అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అహ్దహూ లాషరీక లహూ, వ అషదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ అమ్మాబాద్**

పాఠకులారా! అస్సలాము అలైకుమ్.

తౌహీద్ పబ్లిషర్స్ నెలకొల్పినప్పటి నుండి తన పాఠకుల కోసం ఖుర్ఆన్ హదీసులతో కూడుకున్న స్వచ్ఛమైన ఇస్లామీయ సాహిత్యాన్ని అందించే సౌభాగ్యాన్ని పొందుతుంది. సంస్థ వ్యవస్థాపకులు సోదరులు ముహమ్మద్ రహ్మతుల్లాహ్ ఖాన్ (అడ్వకేట్) మరియు ఇంజినీర్ షాహిద్ సత్తార్ మా పుస్తకాలతో పాటు అవసరమనిపించిన పుస్తకాలన్ని పాఠకుల కోసం ఉత్తమమైన పద్ధతిలో ప్రవేశపెడతారు.

"స్వచ్ఛమైన ఇస్లాం ఏమిటి?" ఈ చిరుపుస్తకం కూడా మొదట భారత దేశంలో ప్రచురించబడింది. దాన్ని సవరించి అధునాతనంగా ప్రచురించడం జరిగింది. తొలి ఎడీషన్ మరియు ప్రస్తుత ఎడీషన్లో తేడాను పాఠకులు గమనించగలరని ఆశిస్తున్నాం.

https://teluguislam.net



ఈ పుస్తక రచయిత జనాబ్ ముహమ్మద్ ఇస్మాయీల్ జర్దార్ (హైదరాబాద్)మరియు నూతన ప్రచురణలో సహాయం చేసిన మిత్రులందరికీ ఇహపరాలలో మంచి ప్రతిఫలం లభించాలని అల్లాహ్ను వేడుకుంటున్నాను. అల్లాహ్ ఈ పుస్తకాలన్నీ స్వీకరించుగాక! ఆమీన్.

వస్సలాముఅలైకుం వ రహ్మతుల్లాహి వ బరకాతహూ

**అబూఅద్నాన్ ముహమ్మద్ మునీర్ ఖమర్**
హి.శ 1432 షవ్వాల్-2
సుప్రింకోర్టు ప్రతినిధి, అల్ ఖుబర్ (సౌదీ)
క్రీ.శ 2011 ఆగస్టు-31
సందేశ ప్రచారకులు అల్ ఖుబర్,
అల్ జుబైల్, అల్ దమ్మామ్

## తొలిపలుకులు

**నహ్మదుహూ వ నుసల్లి అలా వ రసూలిహిల్ కరీమ్ అమ్మాబాద్**

"స్వచ్ఛమైన ఇస్లాం ఏమిటి" అనే పుస్తకం లోగడ ప్రచురించ బడింది. పాఠకులు ఈ పుస్తకం ద్వారా ప్రయోజనం పొందారు. దానికి మరికొన్ని విషయాలు చేర్చి మళ్లీ ప్రచురిస్తున్నాం. దీని ప్రచారం, ప్రచురణలో ఆర్థికంగా సహాయం చేసిన శ్రేయోభిలాషులకు అల్లాహ్ మంచి ప్రతిఫలం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

ముహమ్మద్ ఇస్మాయీల్

జగ్త్యాల్,6-15



https://teluguislam.net

ఇటీవల కొందరు ముస్లింలు ఖుర్ఆన్, హదీసుల ప్రకారం ఆచరించేవారిని "కొత్త వర్గం, కొత్త ధర్మం" పేరుతో గుర్తు చేసుకుంటారు. దాన్ని కూడ అతిక్రమిస్తూ నలుగురు ఇమాములలోని ఎవరైనా ఒక్క ఇమామును కూడా అనుసరించని వారిని "గైర్ ముఖల్లిద్"లని, ఇస్లాం ధర్మానికి దూరమైన వారనీ, వివిధ బిరుదులతో సత్కరిస్తారు. ఇంకా ఏ ఏ పేర్లతో పిలుస్తారో కూడా తెలియదు. అసలు ఈ ఖుర్ఆన్, హదీస్‌లను ఆచరించడానికి ప్రమాణికత ఏమిటి?

ప్రజల అవగాహన కోసం ప్రామాణిక ఆధారాల ద్వారా నిరూపిత మైన సంవత్సరాలను ఈ పుస్తకంలో పొందుపరుస్తున్నాం. ఈ పుస్తకం అసలు ఉద్దేశం అన్ని రకాల ప్రారంభ సంవత్సరాలను తెలుపడం. ఖుర్ఆన్, హదీసులను ఎప్పటి నుండి ఆచరిస్తున్నారు?. వ్యక్తి అనుకరణ మరియు నలుగురు ధార్మిక పండితుల అనుకరణ ఎప్పుడు మొదలైంది? ఇది ఇస్లాం ధర్మంలో ఎలా మొదలైంది?హదీస్ మరియు ఫిఖాల్లో మార్పులు చేయడం ఎప్పటి నుండి జరుగుతుంది? అంతే కాకుండా నలుగురు ఇమాములు వ్యాఖ్యలను పేర్కొని వాటి వివరణ రాయడం జరిగింది. తద్వారా కొత్త, పాత విషయాలను తులనాత్మకంగా చూసుకోడానికి.

అనేక మంది సలఫ్ పండితులు ఫిర్ఖాల (వర్గాల) గురించి పెద్ద పెద్ద గ్రంధాలు రచించారు. కాని మాకు వాటి వివరాల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదు.

సోదరులారా! నేను మిమ్మల్ని విన్నవించుకునేదేమిటంటే, నిపక్షను వీడి పారదర్శకంగా, సంస్కరణ దృష్టితో న్యాయంగా ఆలోచించండి. కొత్త పాత విషయాలను సమీక్షించండి. మన ప్రవక్త ముహమ్మద్(సఅసం) దైవ దౌత్య కాలం మక్కా మదీనాల్లో 23 సవంత్సరాలు, ఖులఫాయే

రాషిదీన్ల కాలం సుమారు 30 యేళ్ళు, సహాబాల కాలం సుమారు 60 యేళ్ళు, ఇలా సుమారు హి.శ 1 నుంచి 100 యేళ్ళు గడిచాయి. ఆ విశ్వాసులందరూ దైవవాణి, ఖుర్ఆన్, హదీస్‌లను అనుసరించేవారు. అంటే వారు ఖుర్ఆన్ మరియు హదీసుల ప్రకారం ఆచరించేవారు. తొలి శతాబ్దానికి చెందిన ఈ విశ్వాసులు, ధర్మాభిమానులు లక్షల్లో ఉండేవారు. మరి వారందరూ ఏ ఇమాముని అనుసరించేవారు? వారిని ఏ ఇమామ్ అనుసరణీయులుగా పిలిచేవారు? వారు హనఫీలా? మాలికీలా? షాఫయీలా? లేదా హంబలీలా? అనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నం అవుతుంది.

రెండో ప్రశ్న ఏమిటంటే, ఆ కాలంలో ఈ ఇమామ్‌ల వేరు వేరు ధర్మాలు ఆచారంలో ఉండేవా?

మూడో ప్రశ్న ఏమిటంటే తొలి శతాబ్ది విశ్వాసులు (ఖులఫాయే రాషిదీన్ మరియు సహాబాలు, తాబాయీన్లు) ఖుర్ఆన్, హదీసుల ప్రకారం నడుచుకునే వారిపై కూడా ఈ అభియోగం మోపబడుతుందా?

దీనికి సమాధానం "లేదు" అనే వస్తుంది. ఎందుకంటే మొదటి హిజ్రీలో నలుగురు ఇమామ్‌ల ఉనికే లేదు. అప్పటికి వారు పుట్టనూ లేదు. దీని ద్వారా మొదటి హిజ్రీలో వ్యక్తి అనుకరణ మరియు ఇమాముల అనుసరణ, మరియు నాలుగు ధర్మవర్గాలు లేవు అన్నది సుస్పష్టం. ఇమాముల పుట్టుక ద్వారా ఈ విషయం మరింత రూఢీ అవుతుంది. ఇమామ్ అబూ హనీఫ (రహ్మ) హి.శ 80 లో జన్మించారు. ఇమామ్ మాలిక్ (రహ్మ) హి.శ 93 లో జన్మించారు. ఇతర ఇమామ్లు షాఫయీ (రహ్మ), ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్(రహ్మ) రెండో శతాబ్దంలో జన్మించారు. నిరాధారంగా అభియోగాలు మోపేవారు ప్రాశ్చాత్తాపం చెందాలి. ఇలాంటి అగౌరవ పరచే మాటలకు దూరంగా ఉండాలి. ప్రపంచంలోనే సరిగ్గా సమాధానం చెప్పలేని వారు ప్రళయం నాడు ఎలా సమాధానం చెబుతారో తెలియదు.



ఈ వివరణ ద్వారా స్పష్టమవుతున్న విషయం ఏమిటంటే, ఇస్లామ్ అంటే.........ఖుర్ఆన్ మరియు హదీసులను ఆచ రించడం.

ఇస్లామ్ లోబడి ఉంది.....ఖుర్ఆన్ మరియు హదీసుల పరిధిలో.

ఇస్లామ్ సంపూర్ణ ధర్మం. దైవవాణి ద్వారా దీని ధ్రువీకరణ అవుతుంది. అల్లాహ్ మన ప్రవక్త ముహమ్మద్ (సఅసం)పై హజ్జతుల్ విదా సందర్భంగా ఈ ఆయత్ మాయిదా-3

الْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِي وَ
رَضِيتُ لَكُمُ الْإِسْلَامَ دِينًا (سورة المائدة آيت-٣)

**(అల్ యౌమ అక్ మల్ తు లకుమ్ దీనకుమ్ వ అత్‌మమ్‌తు అలైకుమ్ నేమతీ వ రజీంతు లకుముల్ ఇస్లామ దీనా)**

**అనువాదం:** ఈనాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేశాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను. మీ కొరకు ఇస్లామ్‌ను మీ ధర్మంగా అంగీకరించాను.

అవతరింపజేసి ఇస్లాం ధర్మం పూర్తయిందనే ముద్రవేశాడు. ఏ ముస్లిమూ దీన్ని తిరస్కరించ లేదు. కనుక ఈ ఆయత్ నేపధ్యంలో ఎవరికీ ఇస్లాం ధర్మంలో కొత్త విషయం సృష్టించడం గాని, ఏ విషయాన్నైనా తీసి వేయడంగాని, లేదా ఏదైనా తక్కువైందని పెంచడం గాని చేసే హక్కు ఎవరికీ లేదు. ఎవరైనా ఇలాంటి జోక్యం చేసుకుంటే అది ఖుర్ ఆన్ ఆయత్‌ను తిరస్కరించడం అవుతుంది. ప్రళయంలో ఇలాంటి తిరస్కారుల గతి ఏంకాను? దీని ద్వారా స్పష్టమైన విషయం ఏమిటంటే ఖురాన్ హదీసుల ఆచరణే "ఇస్లాం". ఇస్లాం పరిధి ఖుర్ఆన్, హదీసుల వరకే పరిమితమై ఉంది.

ఇస్లాం సంపూర్ణ ధర్మం. దైవవాణి ఖుర్ ఆన్ తో ఈవిషయం రూఢీ అవుతుంది. ఖుర్ఆన్‌లో అల్లాహ్ అనేక చోట్ల ఇలా తాకీదు చేశాడు

https://teluguislam.net

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ (التغابن: 12)

"వ అతీఉల్లాహ వ అతీఉర్రసూల్". అల్లాహ్‌కు, అల్లాహ్ ప్రవక్తకు విధేయత కలిగి ఉండండి. (సూరే తగాబున్:12)

ప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: మూసా(అ) సమాజంలో 71 వర్గాలున్నాయి. క్రైస్తవులు 22 వర్గాలయ్యారు. నా సమాజంలో 73 వర్గాలు ఏర్పడతాయి. అందులో 72 వర్గాలు నరకానికి పోతాయి. ఒక్క వర్గమే స్వర్గానికి వెళ్తుంది.

సహాబాలు "ఓ దైవప్రవక్త అది ఏ వర్గం అయి ఉంటుంది?" అని ప్రశ్నించారు.

అప్పుడు దైవ ప్రవక్త (స) "నేనూ, నా అనుయాయులు అనుసరించే మార్గం" అని సమాధానం ఇచ్చారు.

మన ప్రవక్త స్వర్గానికి వెళ్ళే మార్గ ఆనవాలు చాలా స్పష్టంగా తెలిపారు. కనుక మనకు వేరే మార్గాల అవసరం లేదు. అయినప్పటికీ ఒక వేళ ఎవరైనా ఒక వ్యక్తి విధానాలకు ప్రాధాన్యత ఇచ్చి దాని ప్రకారం నడుచుకుంటే వారు ఏ స్థానాన్ని పొందుతారో అర్థం చేసుకోవచ్చు. స్వయంగా వారే వివేకంతో నిర్ణయించుకోవాలి.

నా మిత్రులారా! ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లో స్వచ్ఛమైన ఇస్లాముని దీని ద్వారా తెలుస్తుంది. వాటి ప్రకారం ఆచరించేవారు ఇహపరాలలో సాఫల్యానికి అర్హులవుతారు. ఇస్లాం ఆరంభంనుంచి ఉంది. కొత్త ధర్మం కాదు. కొత్తా వర్గమూ కాదూ ఖుర్‌ఆన్, హదీస్‌ల ప్రకారం నడుచుకునే ఒక సమాజం ఇది.

## హదీసుల్లో మార్పులు

హదీసుల్లో మార్పులు చేయడం ప్రవక్త(స) కాలంలోనే మొదలైంది. ప్రవక్త(స)కాలంలో పెద్ద భాగంలో హదీసులుండేవి, ఒకరి నుండి

https://teluguislam.net



మరొకరికి ఖులఫాలయే రాషిదీన్ మరియు సహాబాలలో మధ్యనే మారుతూ వచ్చింది. వాటిని కొందరు రాసుకున్నారు. మరి కొందరు కంఠస్థం చేసుకున్నారు. ఇలా లేక పోతే ఖుర్ ఆన్, హదీస్ లను ఆచరించడం అసాధ్యం అయింది. కనుక మొదటి దశాబ్దంలో హదీసుల పెద్దభాగం ఉండేది. రెండో శతాబ్దంలో హదీసు వేత్తలు ఈ పనిని ముందుకు నడిపారు. హదీసులను ఒక చోట చేర్చి హదీసు గ్రంధాలను రూపొందించారు. ఇది కూడా వాస్తవ ప్రపంచంలోని ప్రముఖ ఉలమా లందరూ ఈ విషయాన్ని ధ్రువ పరుస్తారు కూడా.

రెండో మరియు మూడో శతాబ్దం ఇమామ్లు మరియు ముహద్దిస్ లది, అప్పుడు ఏదైనా సమస్య తలెత్తితే ప్రజలు ఇమామ్లు వద్దకు వెళ్ళే వారు. వారు ఖుర్‌ఆన్, హదీస్ల ప్రకారం సమస్యలను పరిష్కరించే వారు. లేదా తమ విజ్ఞానం అవగాహనతో సమస్యను వివరించేవారు. దైవభీతి వల్ల నేను చెప్పిన విషయాలు ఖుర్‌ఆన్, హదీస్లకు వ్యతిరేకంగా ఉంటే వాటిని విడిచి పెట్టమని చెప్పేవారు. ఈ విధంగా అప్పటి ఇమాములు, ముస్లింలు ఖుర్‌ఆన్, హదీసుల ప్రకారం ఆచరించేవారు. ఇమాములు ఎన్నో మాటలు చెప్పారు, వారి మాటలు గౌరవారం. (పుస్తకంలోని రాబోయే పేజీలలో వాటిని పేర్కొనటం జరిగింది). వారదరూ దైవభీతిపరులు, ధర్మపరాయణులు. ఏకేశ్వరో పాసకులు, సాంప్రదాయ విధేయులు, ఖుర్ ఆన్ హదీసులను పాటించే సజ్జనులకు ప్రతీకలు. ఎవరు కూడా తమ అనుచరులను వర్గాలుగా ఏర్పడమని పేర్కొనలేదు. తమతరఫు నుండి వేరు వేరు ధర్మాలను రూపొందించలేదు.

అల్లాహ్ వారి సమాధులను జ్యోతితో నింపుగాక. తన కారుణ్యాన్ని ప్రసాదించు గాక... మిత్రులారా మూడో శతాబ్దంలో కూడా వ్యక్తి అనుకరణ ఇమామ్ల పేర వర్గాలు, హనఫీ, మాలికీ, షాఫయీ, హంబలీల ఉనికి లేదు. స్పృహతో చెప్పండి కొత్తది ఏమిటి? పాతది ఏమిటి?

నాలుగో శతాబ్దం నుండి వ్యక్తి అనుకరణ మొదలైంది. కాని ఇమామ్ల పేర్లతో వర్గాలుగా ఏర్పడే సంస్కృతి అప్పటికి ఇంకా రాలేదు.

https://teluguislam.net



చరిత్ర దృష్టిలో ఫిఖా పుస్తకాల ప్రారంభాన్ని పేర్కొంటున్నాం. ఆ తరువాత వ్యక్తి అనుకరణ సంబంధాల(నిస్బత్) గురించి మరింత వివరణ రాబోతుంది.

హనఫీల వర్గానికి చెందిన తొలి గ్రంథం ఖుదూరి హి.శ 428లో రచించబడింది. ఆ తరువాత ఇతర ఫిఖా (ధర్మ శాస్త్ర) గ్రంథాలు లిఖించబడ్డాయి. ఇలా ఫిఖా గ్రంథాల రచన ఐదవ శతాబ్దంలో మొదలైంది. హదీసు కూర్పు ఇస్లాం ప్రారంభ అయినప్పటి నుండి మొదలైంది. కాని ఖుర్ ఆన్, హదీసులే ఇస్లాంకు పునాది. కనుక పూర్వ కాలం నుండే ఖుర్ ఆన్, హదీసులను ఆచరించే ఆదారించే వారన్నది సుస్పష్టం. వ్యక్తి అనుకరణ మొదలై దినదిన ప్రవర్ధమానమైంది. అప్పటి రాజులు కూడా అటువైపు మొగ్గసాగార వరికి హి.శ 665లో రాజులు అనేక ప్రాంతాలలో వర్గాలను ఏర్పాటుచేసి హనఫీ, మాలికీ, షాఫయీ, హంబలీ ధర్మాలను అనుసరించే నలుగురు ఖాజీలను నియమించారు. కనుక ఏడవ శతాబ్దంలో ఆయా వర్గాల పేర్లు తెరపైకి వచ్చాయి. వ్యక్తి అనుకరణ మొదలైంది. ఈ కొత్త వర్గాలు మరియు ధర్మాలు ఈ విధంగా ఏడవ శతాబ్దంలో ఇస్లాం చేరాయి. ఆలోచించదగ్గ విషయం ఏమిటంటే ఏడవ శతాబ్దంలో స్వచ్ఛమైన ఇస్లాం ధర్మాన్ని నాలుగు భాగాలుగా చేశారు. నాలుగు వేరువేరు ధార్మిక శాస్త్రగ్రంథాలను రూపొందించారు. దాన్ని ఒక్కొక్కటిని ఒక్కోవర్గం వారు అవలంభించనా రంభించినారు. పైపెచ్చు దీనిని పాత మరియు ఇస్లాం ప్రారంభం నుండి ఏడవ శతాబ్దం వరకు ఖుర్ఆన్ మరియు హదీస్లపై ఆచరించడాన్ని విసూత్న కార్యంగా భావించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఎంతటి అన్యాయం.?

పరలోకానికి తొలి మజిలి సమాధి అని బాగా గుర్తుంచుకోండి. దాన్ని పరలోక పరీక్షకు తొలి పత్రం అన్నా అతి శయోక్తి కాదు. అల్లాహ్ తరపు నుండి మూడు ప్రశ్నలు అడగడం జరుగుతుంది. నీది ఏ ఇమామ్కు చెందిన వర్గం? నీ ఇమామ్ ఎవరు? అని ఎన్నటికీ అడగడం జరుగదు. ప్రవక్త(స) మనకు తెలిపిన మూడు ప్రశ్నలనే అడగడం జరుగుతుంది.



(1) నీ ప్రభువు ఎవరు? (2) నీ ధర్మం ఏమిటి? (3) నీ ప్రవక్త ఎవరు?. ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇవ్వాలో కూడా ప్రవక్త (స) స్పష్టంగా తెలిపారు. (1) నా ప్రభువు అల్లాహ్. (2) నా ధర్మం ఇస్లాం (3) నా ప్రవక్త ముహమ్మద్ (స) (అబూదావూద్).

సమాధి లోపల అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తేనే సాఫల్యం లభిస్తుంది. సమాధి యాతన నుండి విముక్తి కలుగుతుంది. ప్రాపంచిక జీవితంలో ఇస్లాం ధర్మాన్ని ఆచరించిన వారే ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలుగుతారు. ఇస్లాం ధర్మానికి వ్యతిరేకంగా నడుచుకుంటే సమాధానాలు కూడా వ్యతిరేకంగానే ఇస్తారు. ఇలాంటి పరిస్థితిలో సమాధి యాతన ప్రళయం వరకు ఉటుంది. ఆ తరువాత ప్రళయం సంభవిస్తుంది. అందరూ హష్ర్ మైదానంలో చేరతారు. అందరూ తమతమ ఆచరణల ప్రకారం శిక్ష , ప్రతి ఫలాలను పొందుతారు. అప్పుడు ఎవరు ఎవరికీ సహాయం చేయరు. ప్రవక్త(స) కూడా సిఫారసు చేయరు. ఎవరినీ తన దగ్గరకు రానివ్వరు.

ప్రవక్త(స) ఇలా ప్రవచించారు : హష్ర్ రోజు నేను నా కొలను (కౌసర్) వద్దకు అందరికంటే ముందు చేరుకుంటాను. నా వద్ద నుండి పోయేవారు అందులోని నీటిని తాగుతారు. ఆ నీటిని తాగిన వారికి ఎప్పుడూ దాహం అవ్వదు. కొందరు నా దగ్గరకు వస్తారు, వారిని నేను గుర్తు పడతాను, నేను ఇలా అంటాను : "వీరు నా వాళ్ళు" . అప్పుడు నాతో ఇలా అనబడుతుంది. మీరు పరమదించిన తరువాత వీరు ధర్మంలో ఎలాంటి కొత్తకొత్త విషయాలను సృష్టించారో మీకు తెలియదు. అప్పుడు నేను ఇలా అంటాను: దూరంగా వెళ్ళండి, దూరంగా వెళ్ళండి. ఇలాంటి వారిని నేను నా వద్దనుండి తరిమి వేస్తాను. (బుఖారి)

బాగా ఆలోచించండి ఆరోజు ప్రవక్త(స) తప్ప మరెవరికీ సిఫారసు చేసే అధికారం ఉండదు. పెద్దపెద్ద ప్రవక్తలు సయితం ఆరోజు సిఫారసు చేయడానికి నిరాకరిస్తారు.

https://teluguislam.net



మరో హదీసు భావం ఇలా ఉంది : హష్ర్ రోజు ప్రజలందరూ కలసి ఆదమ్ (అ) వద్దకు వెళ్లి "మీరు మా కోసం అల్లాహ్ వద్ద సిఫారసు చేయండి" అని విన్నవించుకుంటారు. అప్పుడు ఆయన "అల్లాహ్ దగ్గరకు వెళ్ళాలంటే నాకు భయంగా ఉంది. నేను మీకోసం సిఫారసు చేయలేను. మీరు ఫలానాఫలానా ఆయన వద్దకు వెళ్లండి" అంటారు. వారందరూ నూహ్(అ), ఇబ్రాహీమ్ (అ) మరియు ఈసా(అ)ల వద్దకు వెళతారు. వారందరూ కూడా "మేము అల్లాహ్ దగ్గరకు వెళ్ళడానికి భయపడుతున్నాము. మీ కోసం సిఫారసు చేసేందుకు మేము అర్హులము కాము. మీరు చివరి ప్రవక్త వద్దకు వెళ్లండి అని అంటారు. వారందరూ చివరగా ముహమ్మద్ (స) వద్దకు వెళతారు. ఆయన (స) సిఫారసు చేయడానికి అంగీకరించి అల్లాహ్ సమక్షంలో సాష్టాంగ పడతారు. అల్లాహ్‌ను వేడుకుంటారు. అల్లాహ్ అనుమతితో సిఫారసు చేసి ప్రవేశం కల్పిస్తారు.

(బుఖారి)

ఈ హదీసుల ద్వారా స్పష్టమవుతున్న విషయం ఏమిటంటే, చివరి శ్వాస వరకు ప్రవక్త(స)కు విధేయత చూపి, బిద్అత్‌కు దూరంగా ఉన్న వారికే కౌసర్ నీళ్లు, ప్రవక్త సిఫారసు ప్రాప్తం అవుతాయి. బిద్అత్‌కు దూరంగా ఉన్న వారికోసం ప్రవక్త సిఫారసు చేస్తారు. కనుక మనం ఎల్లప్పుడు ప్రవక్తకు విధేయులై ఉండాలి. ఖుర్ఆన్, హదీసుల ప్రకారం నడుచుకోవాలి. అందులోనే ఇహపరాల సాఫల్యం ఉంది.

వ్యక్తి అనుకరణ చరిత్ర వివరాలేమిటంటే ఏడవ, ఎనిమిదవ శతాబ్దంలో వ్యక్తి అనుకరణ బాగా అభివృద్ధి చెందింది. అప్పుడు రాజుల సహకారం ఉండేది. తొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో ఫర్జ్ బిన్ ఖర్ఖాక్ రాజు మక్కాలోని దైవ గృహం ప్రాగణంలో ఇబ్రాహీమో ముసల్లాలతో పాటు నాలుగు ముసల్లాలు హనఫీ, మాలికీ, షాఫయీ, హంబలీ పేర్లతో ఏర్పాటు చేశారు. ఇస్లాం ప్రారంభ కాలం నుండి తొమ్మిదవ శతాబ్దం



వరకు కేవలం ఒక్కటే ఇబ్రాహీమీ ముసల్లాహ్ మాత్రమే ఉండేది. ఇలా ఇస్లాం ధర్మంలో నాలుగు కొత్త ముసల్లాలు రాజు ఒత్తిడితో ప్రవేశించాయి.

ఇది తొమ్మిదవ శతాబ్దం నుండి పదమూడవ శతాబ్దం వరకు కొనసాగింది. ముసల్లీలు తాము విశ్వసించే, అనుసరించే ఇమాలతో కలిసి నమాజ్ చేసేవారు. ఒక ముసల్లా పై నమాజ్ చేసిన తర్వాత మరో ముసల్లా పై నమాజ్ చేసే అధికారం కూడా ఉండేది.

పద్నాల్గవ శతాబ్దం హి.శ.1343లో సౌదీ ప్రభుత్వం స్థాపకుడు షాహ్ అబ్దుల్ అజీజ్ ఇస్లాంలో ప్రవేశించిన నాలుగు ముసల్లాలను తొలగించి మునుపటిలాగానే ఇస్లాం ప్రారంభ కాలం ఉన్న ముసల్లానే ఉంచాడు. పూర్వం నుండి ఈ ముసల్లా వద్దనే నమాజ్ చేసేవారు. హాజీలు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తారు.

సోదరులారా! ఈ వివరాల ద్వారా ఏం తెలుస్తుందంటే ఖుర్ఆన్, హదీసులపై ఆచరించే వారే సత్యవంతులు. ప్రళయం వరకు ఇదే వర్గం మిగిలి ఉంటుంది.

నేడు కొందరు ముస్లిములు గోపురాల్లో శబ్దం చేసే లాంటివారు. వారు ఎంత అరిచినా అది వారికే వినిపిస్తుంది. తమను పూర్వీకులుగా ఇతరులను ఆధునికులుగా చెప్పేవారే స్వయంగా ఆధునికులుగా తెరముందుకు వచ్చారు. అభియోగాలు మోపేవారే స్వయంగా అభియోగం మోపబడటానికి అర్హులయ్యారు.

నా మిత్రులారా! ముస్లిములం అయినందుకు మనం తప్పనిసరిగా ఖుర్ఆన్, హదీసుల ప్రకారం నడుచుకోవాలి. అలా చేయకుండానే ముస్లిములమని వాదించేవారి వాదనలు అసత్యం. ఇస్లాం ధర్మం మొదలైన పుట్టి తొలి ముస్లిముల నుండి ఇప్పుడున్న ముస్లిముల వరకు అందరి విశ్వాసం ఒక్కటే దేవుడు ఒక్కడే, ఖుర్ఆన్ ఒక్కటే, దైవప్రవక్త ఒక్కడే. మరి మనందరికి ఏమైంది? ఇస్లాం ధర్మం, ఖుర్ఆన్, హదీసులను

https://teluguislam.net



ఆచరించి ఇహపరలోకాల్లో సాఫల్యం ఎందుకు పొందకూడదు? నేడు మనం ఇస్లాం ధర్మానికి దూరమవడం వల్ల ప్రాపంచిక ఆపదలు, కష్టాలుతో సతమత మవడం లేదా? దైవ కారుణ్యం మన నుండి దూరం కావడం లేదా? ఇవన్నీ వాస్తవాలు కాదా? మరైతే మన జీవితాలను ధార్మిక పరమైనవిగా ఎందుకు మలచుకోకూడదు? నేడు దీని అవశ్యకత ఎంతైనా ఉంది. ఒకరిపై ఒకరు అభియోగాలు మోపడాన్ని స్వస్తి పలికే సమయం ఆసన్నమైంది. సంకుచిత భావాలను విడనాడాలి. విశాల దృష్టితో నడుచుకోవాలి. ముస్లిములందరూ సోదరులుగా మెలగాలన్నదే ఇస్లామీయ వాదనల లక్ష్యం. సమైక్య జీవితం గడిపి సజ్జనులుగా ఏకమవ్వాలి. అల్లాహ్ ఆదేశం "ఇన్నమల్ మోమినూన ఇఖ్వతున్ (సూరతుల్ హుజురాత్, ఆయత్-10) ప్రకారం ఆచరణాత్మక జీవితాన్ని గడిపి దైవ కారుణ్యాలను, అనుగ్రహాలను నోచుకోవాలి. ముందు ప్రవక్త కాలంలో హదీసు లిఖించ బడిన ఆధారాలు, హదీసు గ్రంథాలు, ఫిఖా గ్రంథాల కూర్పు, నలుగురు ఖలీఫాలు మరియు నలుగురు ఇమాముల సంక్షిప్త సమాచారం వారి సత్యవాక్కులను పొందు పరచడం జరుగింది. సత్యాన్ని పేర్కొనడం మా బాధ్యత. మార్గదర్శం చూపేవాడు ఆ దేవుడే. (ఆమీన్) ముహమ్మద్ ఇస్మాయీల్ జర్గర్ (కీర్తిశేషులు).

## హమ్ద్ (దైవ స్తోత్రం)

సకల స్తోత్రాలు అల్లాహ్ కేశోభిస్తాయి. ఆయన సకల లోకాలకు ప్రభువు. విశ్వాన్నంతటికీ, భూమ్యాకాశాలకు నిజమైన యజమాని., విశ్వంపై అధికారం చలాయించేవాడు ఆయనే.ఆయన మొత్తం విశ్వాన్ని ఆవహించి ఉన్నాడు. అతను ఒంటరివాడు. అతనికి ఎవరూ భాగస్వాములు లేరు. అతను పరమ పవిత్రుడు. వినేవాడు, అంతా తెలిసిన వాడు, అంతా చూసేవాడు,అందరి పోషకుడు, రాత్రింబవళ్ళు, సూర్య చంద్రులు, నక్షత్రాలకు యజమాని. సముద్రం, అందులో ఉన్న జీవులన్నిటిపై అధికారం ఉన్నవాడు. అతన్ని ఎంత స్తుతించినా తక్కువే.



మాకోసం చివరి ప్రవక్త ముహమ్మద్(స)ను ప్రభవింపజేసి మమ్మల్ని అనుగ్రహించాడు.శ్రేష్ఠ సమాజంగా సత్కరించాడు. ఈ గొప్పవానికి ఎంత కృతజ్ఞతలు తెలిపినా తక్కువే.

## అల్లాహ్ సందేశ హరుడు

అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్(స)ను ఉద్దేశించి ఇలా సెలవిచ్చాడు:

وَمَا أَرْسَلْنَاكَ إِلَّا رَحْمَةً لِّلْعَالَمِينَ (سورة الأنبياء:١٠٧)

"ఓ ప్రవక్తా మేము నిన్ను ప్రపంచ మానవులకు కారుణ్యంగా పంపాము. (సూరె అంబియా : 107)

మరోచోట ఇలా సెలవిచ్చాడు:

وَمَا أَرْسَلْنَاكَ إِلَّا كَافَّةً لِّلنَّاسِ بَشِيرًا وَنَذِيرًا (سورة سبأ:٢٨)

(ప్రవక్తా) "మేము నిన్ను సర్వ మానవులకు శుభవార్తను ఇచ్చేవాడుగా, హెచ్చరిక చేసేవాడుగా నియమించి పంపాము.
(సూరె సబా :28)

మరో చోట ఇలా ఉంది:

قُلْ يَا أَيُّهَا النَّاسُ إِنِّي رَسُولُ اللَّهِ إِلَيْكُمْ جَمِيعًا (سورة الأعراف:١٥٨)

మానవులారా "నేను మీ అందరివైపునకు వచ్చిన సందేశహరుణ్ణి.
(అల్ ఆరాఫ్ :158)

ఇంకోచోట ఇలా ఉంది:

يَا أَيُّهَا النَّبِيُّ إِنَّا أَرْسَلْنَاكَ شَاهِدًا وَمُبَشِّرًا وَنَذِيرًا وَدَاعِيًا إِلَى اللَّهِ بِإِذْنِهِ وَسِرَاجًا مُّنِيرًا (سورة الأحزاب:٤٥-٤٦)

"ఓ ప్రవక్తా మేము నిన్ను సాక్షిగా చేసి,శుభవార్తను ఇచ్చేవానిగా, హెచ్చరిక చేసేవానిగా చేసి అల్లాహ్ వైపునకు పిలుపు ఇచ్చేవానిగా చేసి, ప్రకాశించే దీపంగా చేసి పంపాము. (అహ్జాబ్ :45-46)

https://teluguislam.net



ఈ ప్రకటన తర్వాత ఇస్లాంలో ప్రవేశించడానికి మానవుడు షహాదత్ వచనాన్ని అంగీకరించడంతో పాటు దైవదౌత్యాన్ని విశ్వసించడమూ తప్పనిసరి. సాక్ష్యవచనం ఇస్లాం తొలి అంశం. ఈ వచనాన్ని నోటితో పలికి మనస్ఫూర్తిగా విశ్వసించేవాడు "ముస్లిమ్" అనబడతాడు. దాంతోపాటు అల్లాహ్ మరియు దైవప్రవక్త(స) ఆదేశాలను పాటించేవారు "విశ్వాసులు" అనబడతారు. అంటే ఆచరణతో సాక్ష్య వచనం ధ్రువీకరించబడుతుంది. కనుక ఖుర్ఆన్ హదీసులను ఆచరించడం ముస్లింల ప్రతీక.

## ఖుర్ఆన్ మరియు హదీస్‌ల నిర్వచనం

ఖుర్ఆన్ : "దైవగ్రంథాన్ని" అంటారు. అది లౌహె మహ్ఫూజ్ (సురక్షిత ప్రదేశం) నుంచి అల్లాహ్ ఆదేశం మేరకు హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలామ్ ద్వారా మన ప్రియ ప్రవక్త ముహమ్మద్ (సఅసం)పై సందర్భానుసారం కొంచెం కొంచెంగా 23 ఏళ్ళ కాలంలో అవతరించింది.

## హదీస్ : హదీస్ పదానికి అర్థం

అల్లాహ్ తన పవిత్ర వచనమైన ఖుర్ఆన్‌ను హదీస్‌గా పేర్కొనడం జరిగింది.

اللَّهُ نَزَّلَ أَحْسَنَ الْحَدِيثِ (سورة الزمر آیت ۲۳)

**అల్లాహు నజ్జల అహ్సనల్ హదీసి (సూరె జుమర్:23)**

అనువాదం: అల్లాహ్ ఎంతో శ్రేష్ఠమైన వచనాన్ని అవతరింపజేశాడు.

ఈ ఆయత్‌లో ఖుర్ఆన్‌ను హదీస్‌గా పేర్కొనడం జరిగింది.

فَبِأَيِّ حَدِيثٍ بَعْدَ اللَّهِ وَآيَاتِهِ يُؤْمِنُونَ (سورة جاثیہ آیت ۶)

అసలు వారు అల్లాహ్‌నూ, ఆయన వాక్యాలనూ కాక మరే విషయాన్ని విశ్వసిస్తారు? (సూరె జాసియ: 6)

ఈ ఆయత్‌లో ఖుర్ఆన్ ఆయతులను హదీస్‌గా పేర్కొనడం జరిగింది:



فَبِأَيِّ حَدِيثٍ بَعْدَهُ يُؤْمِنُونَ (سورة الأعراف آیت ۱۸۵)

అనువాదం : తరువాత అసలు వారు విశ్వసించే విషయం మరొకటి ఏది కాగలదు? (అల్ ఆరాఫ్: 185)

వివరణ: అల్లాహ్ గ్రంథం మరియు దైవ ప్రవక్త వచ్చిన తరువాత కూడా వారు రుజుమార్గం అవలంభించకపోతే వారు ఏ విషయాన్ని విశ్వసిస్తారు?

ఈ ఆయత్‌లో దైవ గ్రంథం ఖుర్ఆన్‌ను హదీస్‌గా పేర్కొనడం జరిగింది.

అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ (స) మాటను తన గ్రంథమైన ఖుర్ఆన్‌లో హదీస్‌గా పేర్కొనడం జరిగింది.

وَإِذْ أَسَرَّ النَّبِيُّ إِلَىٰ بَعْضِ أَزْوَاجِهِ حَدِيثًا (سورة التحریم آیت ۳)

ప్రవక్త ఒక విషయాన్ని తన భార్యలలో ఒకామెకు రహస్యంగా చెప్పాడు. (తహ్రీమ్: 3)

అల్లాహ్ ఆదేశాలకనుగుణంగా ఖుర్ఆన్‌ను హదీసుగా పేర్కొనడం జరిగిందని అదేవిధంగా ప్రవక్త (స) ప్రవచనాలను కూడా హదీసుగానే పేర్కొనడం జరిగిందని ప్రస్ఫుటమవుతుంది. ఇస్లామ్ ధర్మ శాస్త్రం ప్రకారం దీని నిర్వచనం, దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రవచనం, ఆచరణ, ప్రసంగాన్ని హదీస్ అంటారు.

**ప్రవచనం :** ప్రవక్త (స) ఆదేశాలను అంటారు.

**ఆచరణ :** ప్రవక్త (స) ఆచరించి చూపిన విషయాలను అంటారు.

**ప్రసంగం :** ప్రవక్త (స) సమక్షంలో ఒక విషయాన్ని ఆచరించడం జరిగింది. ఆ విషయంలో ప్రవక్త (స) మౌనం వహించారు. కనుక ఖుర్ఆన్ మరియు హదీసులే ఇస్లామ్ ధర్మానికి మూలాలు. దీన్ని అల్లాహ్ గ్రంథమైన దివ్య ఖుర్ఆన్ ధ్రువీకరిస్తోంది.

## తొలి శతాబ్దం

ప్రవక్త కాలం: ముహమ్మద్ (సఅస) దైవదౌత్యకాలం మక్కా నగరంలో 13 ఏళ్లు ఉండింది. ఆ తరువాత దైవాదేశంతో మక్కా నుంచి వలస చేసి మదీనా నగరానికి వెళ్ళిపోయారు. అప్పటి నుంచి హిజ్రీ శకం ప్రారంభమవుతుంది. మదీనా నగరంలో దైవదౌత్యకాలం 10 ఏళ్ళు ఉండింది. ఇలా మొత్తం దైవదౌత్యకాలం 23 ఏళ్ళు. ఈ కాలంలో ఈ కాలంలో ఇస్లామ్ వెలుగు కిరణాలు ప్రపంచవ్యాప్తం అయ్యాయి. లక్షల మంది బహుదైవారాధకులు అరబ్బులు కానివ్వండి, అరబ్బేతరులు కానివ్వండి ఇస్లామ్ ధర్మాన్ని స్వీకరించారు. వీరందరూ దైవవాణి (ఖుర్‌ఆన్), ప్రవక్త (స) ప్రబోధనల ప్రకారం నడుచుకునేవారు. ఆ తరువాత ఖలీఫాల కాలం సుమారు 30 ఏళ్ళు వరకు ఉండింది. వారి వివరాలు ఇలా ఉన్నాయి:

**ఖులఫాయె రాషిదీన్‌ల కాలం:** (మిష్కాత్ భాగం-4, పేజి:59)

(1) హజ్రత్ అబూ బకర్ (రజి) ఖిలాఫత్ కాలం హి.శ 11 నుంచి 13 వరకు (2 సంవత్సరాల 3 నెలల 9 రోజులు).

(2) హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) ఖిలాఫత్ కాలం హి.శ 13 నుంచి 23 వరకు (10 సంవత్సరాల 5 నెలల 4 రోజులు).

(3) హజ్రత్ ఉస్మాన్ గనీ (రజి) ఖిలాఫత్ కాలం హి.శ. 23 నుంచి 35 వరకు (12 సంవత్సరాలు).

(4) హజ్రత్ అలీ (రజి) ఖిలాఫత్ కాలం హి.శ. 35 నుంచి 40 వరకు (4 సంవత్సరాల 9 నెలలు) మొత్తం:29 సంవత్సరాల 5 నెలల 13 రోజులు.

ఈ కాలంలోని ముస్లిములందరూ కేవలం దైవవాణి (ఖుర్‌ఆన్) మరియు ప్రవక్త ప్రబోధనలు (హదీసు) ప్రకారం నడుచుకునేవారు.

https://teluguislam.net



## సహాబాలు (ప్రవక్త అనుయాయుల) కాలం

హి.శ 40 నుంచి 100 సుమారు అరవై ఏళ్ళ కాలం గడిచింది. ఈ తొలి శకం చివరి కాలంలోని అనుయాయులు వివరాలు:

(1) మదీనా మునవ్వరాలోని ప్రవక్త అనుయాయుల్లో హజ్రత్ సహల్ బిన్ సాద్ విభిన్న ఉల్లేఖనాల ప్రకారం హి.శ 88 లేదా 91-96 ఏళ్ళు లేదా 100 ఏళ్ళ వయస్సు మరణించారు.

(2) బస్రా సహాబాల్లో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) విభిన్న కథనాల ప్రకారం హి.శ 90 లేదా 93 కంటే గరిష్ఠంగా సుమారు 103 ఏళ్ళ వయస్సులో మరణించారు.

(3) మక్కా నగరంలోని సహాబాల్లో హజ్రత్ అబూ తుఫైల్ ఆమిర్ బిన్ వాసిల (రజి) అందరికంటే చివరి సహాబీ. ఆయన హి.శ 100 లేదా విభిన్న కథనాల ప్రకారం హి.శ 110లో మరణించారు. ఇలా తొలి శతాబ్దం పూర్తవగానే సహాబాల కాలం కూడా పరి సమాప్తం అయింది. తొలి శతాబ్దంలోని ఈ విశ్వాసులందరూ ఖుర్‌ఆన్ మరియు హదీసుల ప్రకారం ఆచరించేవారు. ఇస్లామీయ బోధనలకు మూలం వీరే. వీరు తప్ప వేరేవారెవరూ లేరు.

## ప్రవక్త కాలంలో హదీసుల్లో మార్పు చేర్పులు చేసిన ఆధారాలు

మన ప్రియ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) కాలంలో ఖుర్‌ఆన్ మాదిరిగానే హదీసులు కూడా రాయడం జరిగేది. దీనికి పటిష్ఠమైన వ్యవస్థ ఉండేది.

(1) ఖయ్యిదుల్ ఇల్మ-విద్య మరియు హదీసులను రాసి నిర్బంధించు కోండి. (హాకిమ్ బయానుల్ ఇల్మ్,భాగం-5, పేజి-73)

(2) ఉక్తుబూ వలా హరజ- హదీసులను రాయండి. అందులో ఎలాంటి అభ్యంతరం లేదు. (మజ్మవుజ్జవాయెద్:60)

https://teluguislam.net



(3) ఉ క్తుబూ ఇలా బీ షాహ్-అబూ షాహ్‌కు నా హదీసును, ప్రసంగాన్ని రాసి ఇవ్వండి.(బుఖారి ముస్లిమ్)

(4) ఇస్తఇన్ బియమీనిక వ ఔ మాఅ బి యదిహీ-(ఓ అబూ రాఫె) నీ కుడి చేతితో నా హదీసును వ్రాయి. (తిర్మిజీ, పేజి:382)

(5) ఉక్తుబూ ఇలయ్య మంయ్యల్ఫజ్ బిల్ ఇస్లామి-కలిమా పఠించే విశ్వాసుల పేర్లు వ్రాసి నాకు ఇవ్వు (బుఖారీ, భాగం-1, పేజి:430)

(6) మదీనాలోని యూదులకు శాంతి ప్రతులను వ్రాయించి ఇవ్వడం జరిగింది. ముహమ్మద్ (స) తన మరియు యూదులు మరియు ఇతర ముస్లిముల కోసం శాంతి ఒప్పందాన్ని వ్రాయించారు. (సుననె అబీ దావూద్, భాగం-2, పేజి: 25)

(7) హుదైబియాలో ఒప్పంద పత్రాన్ని వ్రాయించడం జరిగింది. (బుఖారీ, భాగం-1, పేజి:372)

(8) ప్రవక్త (స) హజ్రత్ అలీ (రజి)తో ఒక సంకలనాన్ని రాయించారు. అందులో మదీనా పవిత్రత, ............ఒంటెల వయస్సు, భూముల ఆదేశాలు, దైవేతరుల పేరుపై చేసే జిబహ్ నిషేధం, భూదురాక్రమణ, తల్లిదండ్రులను దూషించడం, బిద్అతీలకు రక్షణ ఇవ్వడంలోని దూషణ తదితర సమస్యల గురించి వ్రాయడం జరిగింది.

(9) హజ్రత్ అలీ (రజి) ఇలా పేర్కొన్నారు: మేము ప్రవక్త (స) ద్వారా ఖుర్ఆన్‌ను వ్రాశాము.మరియు ఈ ప్రతులను అంటే హదీసులోని ఈ సంకలాన్ని. (బుఖారి)

(10) హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ప్రకారం ప్రవక్త (స) దాన ధర్మాల గ్రంథం (కితాబుస్సద్ఖా) గురించి వ్రాయించారు. ఆ తరువాత ఆయన మరణించారు. ఈ గ్రంథాన్ని పాలకుల వద్దకు తీసుకెళ్ళడం కుదరలేదు. ఆ తరువాత హజ్రత్ అబూ బకర్ (రజి) దాన్ని ఆచరించారు. అబూ బకర్ (రజి) మరణించిన తరువాత హజ్రత్



ఉమర్ (రజి) దీన్ని అమలు పరచారు. ఈ గ్రంథం ఉమర్ (రజి) కుటుంబంలో సురక్షితంగా ఉంది. హజ్రత్ ఉమర్ (రజి) మనవడు హజ్రత్ సాలిమ్ (రహ్మాలై) ఈ గ్రంథాన్ని ఇమామ్ జుహ్రీ (రహ్మాలై)కు చదువుకోవడానికి ఇచ్చారు. దాన్ని ఇమామ్ జుహ్రీ (రహ్మాలై) కంఠస్తం చేసుకున్నారు. ఖలీఫ ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ (రహ్మాలై) దీన్ని నకలు చేయించారు. (అబూదావూద్, బైహఖీ, ముస్తద్రక్ హాకిమ్, భాగం-1, పేజి-292)

(11) హజ్రత్ ముహమ్మద్ (స) తన చివరి కాలంలో హదీస్‌కి సంబంధించిన ఒక ఉద్గ్రంథంలో ఖుర్ఆన్ పారాయణం, నమాజ్, ఉపవాసం, జకాత్, విడాకులు, ప్రతీకార న్యాయం, రక్త పరిహారం ఇతర విధులు, సున్నతుల మరియు మహా అపరాధాల వివరాలు వ్రాయించి హజ్రత్ ఉమర్ బిన్ హజమ్ (రజి) సహాబీ గుర్తింపు కోసం యమన్ వారి వద్దకు పంపించారు.

సమస్యల సమగ్రతపరంగా ఈ గ్రంథాన్ని హదీసులకు సంబంధించిన తొలి గ్రంథం అనవచ్చు. దీన్ని స్వయంగా ప్రవక్త (స) వ్రాయించారు. ఇలా అరబ్ నాయకులు, అరబ్బేతర రాజులకు ఇస్లాం సందేశ లేఖలు పంపించడం జరిగింది.

(12) హిరక్ల్ చక్రవర్తి ప్రవక్త (స) పవిత్ర నామాన్ని తెప్పించాడు. దాన్ని ఆయన (స) హి.శ. 6లో దహియ కల్బీకి ఇచ్చి బస్రా పాలకుని వద్దకు పంపించారు. ఆయన దాన్ని హిరక్ల్ దగ్గరకు పంపించాడు. (బుఖారి, భాగం-1, పేజి-4)

(13) హజ్రత్ మఆజ్ (రజి) కుమారుడు మదీనా మునవ్వరాలో మరణించాడు. అప్పుడు హజ్రత్ మఆజ్ యమన్‌లో ఉన్నారు. ఆ వార్త విని మఆజ్ (రజి) చాలా దు:ఖించారు. ప్రవక్త (స) మఆజ్ (రజి)కి ఒక సంతాప పత్రాన్ని రాసి పంపించారు. (ముస్తద్రక్ హాకిమ్, భాగం-3, పేజి373, తారీఖె ఖతీబ్,భాగం-3,పేజి-29)

(14) హజ్రత్ అబూ హురైరా (రజి)ఉల్లేఖనం ప్రకారం సహాబాలలో ఆయన కంటే ఎక్కువ హదీసులు ఉల్లేఖించినవారు ఇంకొకరు లేరు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) తప్ప. ఎందుకంటే ఆయన హదీసులు వ్రాసేవారు. నేను వ్రాసేవాడిని కాదు. కంఠస్థం చేసుకునేవాడిని. (బుఖారి, తిర్మిజి)

(15) హజ్రత్ అబూ హురైరా (రజి) 5376 హదీసులను కంఠస్థం చేసుకున్నారు.

హజ్రత్ బషీర్ బిన్ నహీక్ తాబయీ ఇలా పేర్కొన్నారు : నేను హజ్రత్ అబూ హురైరా (రజి) నుంచి హదీసులు విని వ్రాసుకునే వాడిని. ఆయన వద్ద నుంచి వెళ్ళి పోవాలని నిర్ణయించుకున్నప్పుడు ఆయన దగ్గరకు వెళ్ళి నేను వ్రాసుకున్న పుస్తకంలోని హదీసులు ఆయనకు వినిపించి ఇవన్నీ మీరు చెప్పిన హదీసులేనా? అని అడిగాను. అందుకు ఆయన "అవును" అన్నారు. (సునసెదారిమి)

(16) ప్రవక్త (స) అవసాన దశలో ఉన్నప్పుడు కొన్ని అత్యవసర ఆదేశాలు ఉదాహరణకు అరబ్ నుంచి బహుదైవారాధకులు మరియు యూదులను తరిమేయడం, బృందాల ఆతిథ్యం, శైన్ అంత్యక్రియలు, హజ్రత్ ఉసామ (రజి) ప్రవక్త (స) సమాధి వద్ద సాష్టాంగపడకుండా చేయడం మరియు అబూ బకర్ (రజి) ఖిలాఫత్ తదితర వ్యవహారాలు వ్రాయించడానికి పెన్ను, సిరా, కాగితాన్ని తెప్పించారు. ఇలా అన్నారు: **ఖాల ఈతూనీ అక్తుబ్ లకుమ్ కితాబన్** (బుఖారి,భాగం-1,పేజి-449,ముస్లిమ్,భాగం-2,పేజి-42)

చెప్పొచ్చే దేమిటంటే ప్రవక్త (స) వ్రాయించిన ఇలాంటి ప్రతులు చాలానే ఉన్నాయి. కాని ఇక్కడ సంక్షిప్తంగా పేర్కొనడం జరుగుతుంది. ముహమ్మద్ (స) ఆయన జీవితంలోనే తన హదీసులను ప్రత్యేకంగా సందర్భానుసారం వ్రాయించేవారని తేటతెల్లమవుతుంది. అనేక మంది సహాబాలు వాటిని సమీకరించి సంరక్షించారు. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి:

https://teluguislam.net



(17) సాదిఖ అనే ప్రతి ఎంతో పేరుగాంచింది. దాన్ని అమర్ బిన్ ఆస్ (రజి) రూపొందించారు. ఇందులో వెయ్యికి కొంచెం తక్కువ హదీసులున్నాయి. అవి ముస్నద్ ఇమామ్ అహ్మద్‌లో ఉన్నాయి.

(18) ఒక ప్రతి సహీహ పేరుతో ఖ్యాతి పొందింది. దాన్ని హజ్రత్ అబూ హురైరా (రజి) శిష్యులు హమ్మామ్ బిన్ మున్నబ రూపొందించారు. ఇందులోని హదీసులు కూడా ముస్నదె అహ్మద్‌లో ఉన్నాయి. అంతే కాకుండా ఇమామ్ బుఖారి, ముస్లిమ్‌లు కూడా తమ గ్రంథాల్లో ఈ హదీసులను చేర్చారు. ఈ సంకలనానికి చెందిన వ్రాత ప్రతి ఇప్పటికీ డెమాస్కస్‌లోని బెర్లిన్ లైబ్రరీలో సురక్షితంగా ఉంది.

(19) ముస్నద్ అబూ హురైరా (రజి) పేరుతో స్మరించడం జరుగుతుంది. ఇందులో హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖనాలన్నీ ఉన్నాయి. దీని వ్రాతప్రతి జర్మనీ లైబ్రరీలో భద్రంగా ఉంది.

(20) ఒక ప్రతి హజ్రత్ అలీ (రజి) పేరుతో ఖ్యాతి పొందింది.

(21) హజ్జతుల్ విదా ప్రసంగాన్ని స్వయంగా ప్రవక్త (స) ఆదేశంతో వ్రాయించడం జరిగింది.

(22) మరో ప్రతి జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) నామంతో పేరుగాంచింది. దీన్ని ఆయన గారి ఇద్దరు శిష్యులు హజ్రత్ వహబ్ బిన్ మున్నబ మరియు హజ్రత్ సులైమాన్ బిన్ ఖైస్ అల్ షేకరి రూపొందించారు.

(23) ఆయిషా (రజి) పేరుతో ఉన్న ప్రతిని ఉర్వ బిన్ జుబైర్ (రజి) రూపొందించారు.

(24) అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) పేరుతో మరో ప్రతి ఖ్యాతి పొందింది. దీనికి సంబంధించి సయీద్ బిన్ హిలాల్ ఇలా పేర్కొంటు న్నారు: హజ్రత్ అనస్ (రజి) తన ప్రతిని మాకు చూపించి ఇలా అన్నారు: "ఈ హదీసులు నేను ప్రవక్త (స) ద్వారా విని వ్రాశాను. తరువాత మళ్ళీ నేను ఆయన (స)కు చూపించాను. ఆయన (స) వీటిని ధ్రువీకరించారు.

# రెండో, మూడో శతాబ్దం

## నలుగురు ఇమాముల జీవిత కాలం

| పేరు | జననం | మరణం | వయస్సు | నివాసం | రచన |
|---|---|---|---|---|---|
| 1. హజ్రత్ ఇమామ్ అబూ హనీఫ | | | | | |
| | హి.శ 80 | హి.శ 150 | 70 | కూఫ | ....... |
| 2. హజ్రత్ ఇమామ్ మాలిక్ | | | | | |
| | హి.శ 93 | హి.శ 179 | 84 | మదీన | ముఅత్తా |
| 3. హజ్రత్ ఇమామ్ షాఫయీ | | | | | |
| | హి.శ 150 | హి.శ 204 | 54 | ఈజిప్టు | ముస్నద్‌షాఫయీ |
| 4. ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ | | | | | |
| | హి.శ 164 | హి.శ 241 | 77 | డమాస్కస్ | ముస్నద్‌అహ్మద్ |

రెండవ హిజ్రీ శకం నుంచి ఇమాముల కాలం ప్రారంభమయింది. మన ప్రవక్త ముహమ్మద్ (స) శిక్షణ పొందిన సహాబాలు అల్లాహ్ సన్నిధికి చేరారు. గడుస్తున్న కొద్దీ సమస్యల పరిష్కారానికి సహాబాల లేమి కొట్టొచ్చినట్టు కనబడసాగింది. ఇక్కడి నుంచి ఇస్లామీయ సమాజానికి పరీక్షా కాలం మొదలయింది. ఇక ఈ నలుగురు ఇమాములే తమతమ ప్రాంతాల్లో ప్రజల మార్గదర్శక, హితబోధ కేంద్రాలుగా విలసిల్లసాగారు. వీరి వద్దకు ఏదైనా సమస్య వస్తే వారు ఖుర్‌ఆన్ మరియు హదీసుల ప్రకారం పరిష్కారం చెప్పేవారు. లేదా తమ అభిప్రాయాలతో అంచనాల వేసి తమ అభిమతాన్ని వెల్లడించేవారు. ఈ విషయంలో దైవానికి భయపడతూ ఇలా చెప్పేవారు: "సరైన హదీసే నా అభిమతం."

(అబ్దుల్ జబ్బార్)



https://teluguislam.net

(1) హజ్రత్ ఇమామ్ అబూ హనీఫ (రహ్మాలై) కూఫా పట్టణంలో నివసించేవారు. అక్కడ రాజకీయ అస్థిరత నెలకొని ఉండేది. అది హుసైన్ (రజి) చంపబడిన ప్రదేశం కూడాను. షియాల కేంద్రమూను. అక్కడ ఇమామ్ గారికి చాలా తక్కువ హదీసులు లభ్యమయ్యాయి. దాని మూలంగా ఆయన అనేక సమస్యలను అంచనాల ద్వారా తమ అభి మతాన్ని వెలిబుచ్చేవారు. దాంతో పాటు ఇలా మార్గనిర్దేశనం చేసేవారు: ప్రవక్త (స) హదీసుల విషయంలో నా మాటలను దర్శు చేయండి.

(2) హజ్రత్ ఇమామ్ మాలిక్ (రజి) మదీనా నగరంలో ఉండేవారు. ఆయన వీలైనంత వరకు హదీసులను సమీకరించారు. తన గ్రంథానికి ముఅత్తా ఇమామ్ మాలిక్ అని పేరు పెట్టారు. అందువల్ల సమస్యల్లో ఆయన అభిప్రాయం చాలా తక్కువగా కనబడుతుంది.

(3) హజ్రత్ ఇమామ్ షాఫయి (రహ్మాలై) తొలి కాలం ఇస్లాంలో, రెండో కాలం ఈజిప్టులో గడిచింది. వీలైనంత వరకు ఆయన హదీసులను తన గ్రంథంలో సమీకరించారు. దానికి "ముస్నదె షాఫయీ అని పేరు పెట్టారు.

(4) హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మాలై) కూడా హదీసులను సమీకరించడంలో నిమగ్నులయ్యారు. హదీసుల సింహ భాగం ఆయన చేతికందింది. తన గ్రంథానికి "ముస్నద్ అహ్మద్ అని పేరు పెట్టారు. ఇమామ్ గారి పరిష్కారాలలో అంచనాలకు, అభిమతాలను తావులేదు.

సారాంశం ఏమిటంటే, నలుగురు ఇమాముల కాలం కూడా దైవభీతి పరంగా ఖుర్‌ఆన్ మరియు హదీసుల వైపు మళ్ళించేదే. ఒకవేళ ఎవరయినా ఇమామ్ ఏదైనా అభిప్రాయాన్ని వెల్లడిస్తే అది తాత్కాలికమే అయివుంటుంది. దానికి సంబంధించిన హదీసు దొరికిన వెంటను అది రద్దయిపోయేది.

https://teluguislam.net



## నలుగురు ఇమాముల వచనాలు

సత్యవాక్కు పలికిన నలుగురు ఇమాములపై అల్లాహ్ కారుణ్యం కురియుగాక!

1) **హజ్రత్ ఇమామ్ అబూ హనీఫ (రహ్మాలై) ఇలా పేర్కొన్నారు:** నేను చెప్పిన విషయానికి రుజువు దొరక్కపోతే నేను చెప్పిన విషయం ఆధారంగా ఫత్వా ఇవ్వడం అధర్మం. (మీజాన్ లిల్ షఅరాని, అఖ్దుల్ జయ్యిద్-పేజి:70)

(అ) నేను చెప్పిన విషయం ఖుర్ఆన్‌కు విరుద్ధంగా ఉంటే దాన్ని విడిచి పెట్టండి. మీరు చెప్పిన విషయం హదీసుకు కూడా విరుద్ధంగా ఉంటే ఏం చేయాలి? అని ప్రజలు అడిగారు. అప్పుడు కూడా విడిచి పెట్టండి అన్నారు ఆయన. మళ్ళీ ప్రజలు మీరు చెప్పిన విషయం సహాబాల వ్యాఖ్యలకు కూడా విరుద్ధంగా ఉంటే? అని ప్రశ్నించారు. అప్పుడు కూడా విడిచి పెట్టండి అన్నారు. (అఖ్దుల్ జయ్యిద్: పేజినంబర్-53)

(ఆ) నేను చెప్పిన విషయాలు ఖుర్ఆన్ మరియు హదీసులకు వ్యతిరేకంగా అనిపిస్తే నా మాటలను గోడకు కొట్టి ఖుర్ఆన్ హదీసుల ప్రకారం ఆచరించండి. (మీజాన్ లిల్ షఅరాని, అఖ్దుల్ జయ్యిద్-పేజి:53)

(ఇ) హజ్రత్ ఇమామ్ అబూ హనీఫ (రహ్మాలై) గారి ఈ వాక్కు సువర్ణాక్షరాలతో లిఖించదగింది. ఆయన ఇలా పేర్కొన్నారు: సరైన హదీసే నా అభిమతం. (అఖ్దుల్ జయ్యిద్)

(ఈ) హదీసు ద్వారా రుజువయిన విషయాన్ని కళ్ళకు హత్తుకోండి. (ఇఖ్ఫల్ అమానీ)

(ఉ) నన్ను అనుసరించకండి. మాలిక్ (రహ్మాలై) ను కూడా. మరే ఇతరుల్నీ అనుసరించకండి. ధర్మాదేశాలు ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారానే తీసుకోండి. (తొహ్ఫతుల్ ఇజాఫీ, ఫీ బయానిల్ అబ్రారి)



ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతున్న విషయమేమిటంటే, హజ్రత్ ఇమామ్ అబూ హనీఫ (రహ్మాలై) విశ్వాసం, అభిమతం ఖుర్ఆన్ మరియు హదీసులే. సహీహ్ హదీసుల ద్వారా నిరూపితమైన విషయం మాత్రమే ఆచరించదగ్గది. అంతే కాకుండా ఆయన ఇలా కూడా పేర్కొన్నారు: నన్ను అనుసరించకండి. ఆధారాలు లేనిదే నేను చెప్పిన విషయాలను కూడా విశ్వసించకండి. కేవలం ఖుర్ఆన్ మరియు హదీసుల ప్రకారం ఆచరించండి. ఇమామ్ గారు ఎంత సత్యమైన విషయం చెప్పారు. అల్లాహ్ ఆయన సమాధిని జ్యోతిర్మయం చేయుగాక!

**(2) హజ్రత్ ఇమామ్ మాలిక్ (రహ్మాలై) ఇలా పేర్కొంటున్నారు:**

ప్రపంచంలో ఎవరూ సరైన మాటలే చెప్పరు. కొన్ని సరైనవి ఉంటాయి కొన్ని ఉండవు. వారు చెప్పిన సరైన మాటలను తీసుకోవాలి. లేని వాటిని విడిచి పెట్టాలి. ప్రవక్త (స) చెప్పిన మాటలు తప్ప. ఎందుకంటే ఆయన చెప్పే మాటలన్నీ సరైనవే. అంగీకరించ దగ్గవే. అందులో ఒక్క మాటలను కూడా విడిచి పెట్టడానికి వీలులేదు. (అఖ్దుల్ జయ్యిద్, పేజీ-70)

(అ) నేను కేవలం ఒక మనిషిని మాత్రమే. నేను చెప్పే విషయాలు సరైనవై ఉండవచ్చు, ఉండకపోనూ వచ్చు. ఖుర్ఆన్ మరియు హదీసుల ప్రకారం ఉన్న నేను చెప్పిన విషయాలను స్వీక రించండి. వాటికి వ్యతిరేకంగా ఉన్న వాటిని విడిచి పెట్టండి. సమగ్రంగా నన్ను అనుసరించకండి. (హాఖీఖతుల్ ఫిఖ,బహావాల జలీబుల్ మన్‌ఫఅత్)

(ఆ) నేను చెప్పిన విషయాన్ని క్షుణ్ణంగా పరిశీ లించండి. అది ఖుర్ఆన్ మరియు హదీసుల ప్రకారం ఉంటే దాన్ని ఆచరించండి. వ్యతిరేకంగా ఉండే విడిచి పెట్టండి.

**(3) హజ్రత్ ఇమామ్ షాఫయీ (రహ్మాలై) ఇలా పేర్కొన్నారు:**

https://teluguislam.net



నేను ఏదైనా ఒక సమస్యను వివరించి ఉంటే అది ప్రవక్త (స) హదీసుకు వ్యతిరేకంగా ఉంటే, హదీసు ద్వారా నిరూపితమైనదే ఉన్నతమైనది. అందులో నన్ను అనుసరించకండి. (అఖ్‌దుల్‌జయ్యిద్ : 54)

(అ) సరైన హదీసు దొరికితే నా అభిమతం అదేనని (తెలుసుకోండి), నేను చెప్పిన విషయం హదీసుకు వ్యతిరేకంగా ఉంటే (ఖబర్దార్), హదీసునే ఆచరించండి. నేను చెప్పిన విషయాన్ని గోడకు తగ్గొట్టండి.
(అఖ్‌దుల్ జయ్యిద్ - 70)

(అ) హజ్రత్ ఇమామ్ షాఫయీ తన, ఇతరుల అనుసరణను వారించారు. (అఖ్‌దుల్ జయ్యిద్)

**(4) హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ :**

నా అనుసరణ గాని, ఇమామ్ మాలిక్ (రహ్మ), ఇమామ్ షాఫయీ (రహ్మ), ఇమామ్ ఔజాయీ (రహ్మ), ఇమామ్ సౌరీ (రహ్మ) అనుసరణ గానీ చేయకండి. వీరందరూ ధార్మిక ఆదేశాలు, సమస్యలు ఎక్కడి నుంచి (ఖుర్ఆన్ మరియు హదీసులు) తీసుకునేవారో మీరు కూడా అక్కడి నుంచే తీసుకోండి. (అఖ్‌దుల్ జయ్యిద్-70)

(అ) ఎవరికీ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) విషయంలో కల్పించుకునే విషయంలో అవకాశం లేదు.

ఈ నలుగురు ఇమాముల వ్యాఖ్యలతో ద్యోతకమవుతున్న విషయం ఏమిటంటే, ముహమ్మద్(స) హదీసుల ప్రకారం సహాబాలు ఏ మార్గాన్నయితే అనుసరించేవారో అదే మార్గాన్ని అవలంభించమని ఆదేశించడం జరిగింది. వీరందరూ ఖుర్ఆన్ మరియు హదీసుల ప్రకారం తమ ఆచరణలు చేపట్టేవారు. వారి అభిమతం ఇదే. ఈ నలుగురు మహానుభావులు తమ అనుసరణ నుంచి వారించారు. ఎవరు కూడా తమ పేరు మీద ప్రత్యేక అభిమతాన్ని రూపొందించలేదు. ముహమ్మద్



(సఅసం) ఇలా ప్రవచించారు: నా కాలంలోని వారు అందరి కంటే ఉత్తములు. తరువాత ఆ తరువాత వారు. తరువాత ఆ తరువాత వారు. ఆయన (స) ఇలా రెండు కాలాల గురించి ప్రస్తావించారు. (బుఖారి)

అల్లామ ఇబ్నె హజ్ర్ (రహ్మ) ఫత్‌హుల్ బారీ విభాగం-14, బాబు ఫజాయిల్ అస్‌హాబున్నబీలో ఇలా పేర్కొన్నారు: తబె తాబయీన్‌లు రెండు వందల ఇరవై (220) సంవత్సరాల వరకు జీవించారు. వారి కాలంలోనూ ఒక ప్రత్యేక వ్యక్తి అనుసరించడం, వారి అభిమతం ప్రకారం నడుచుకోవడం జరిగేది కాదు. ఈ ఇమాముల శిష్యులు కొన్ని విషయాల్లో భేదాభిప్రాయాలు వచ్చేవారు. ఎందుకంటే వారు ముఖల్లిద్‌లు (అనుసరించేవారు) కాదు. అల్లామ సనద్ బిన్ అత్తాన్ (రహ్మ) ఇలా వ్రాశారు: సహాబాల కాలంలో ఒక ప్రత్యేక వ్యక్తి అనుసరణ జరిగేది కాదు. ఏదేమైనప్పటికీ మూడు కాలాల్లోనూ తఖ్‌లీద్ (అనుసరణ) అనేది లేదు.

## మరిన్ని హదీసు గ్రంథాల వివరాలు

హదీసువేత్త పేరు

1. అబూ ముహమ్మద్ అబ్దుల్లాహ్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఫజల్ (రహ్మ)
2. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ ఇస్మాయీల్ బుఖారీ (రహ్మ)
3. హజ్రత్ అబూ దావూద్ సులైమాన్ బిన్ అష్అస్ (రహ్మ)
4. హజ్రత్ అబుల్ హసన్ ముస్లిమ్ బిన్ హజ్జాజ్ (రహ్మ)
5. హజ్రత్ అబూ ఈసా ముహమ్మద్ బిన్ ఈసా బిన్ సూరహ్ (రహ్మ)
6. హజ్రత్ అబూ అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ యజీద్ బిన్ మాజ రబయీ (రహ్మ)
7. హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ బిన్ అహ్మద్ బిన్ షుఐబ్ (రహ్మ)
8. హజ్రత్ అబూ హసన్ బిన్ అలీ బిన్ ఉమర్ (రహ్మ)

https://teluguislam.net



9. హజ్రత్ అబూ బకర్ అహ్మద్ బిన్ హుసైన్ (రహ్మా)

10. హజ్రత్ షేఖ్ వలియుద్దీన్ ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ ఖతీబ్ (రహ్మా)

| జననం | మరణం | వయస్సు | జన్మస్థలం | గ్రంథం పేరు |
|---|---|---|---|---|
| హి.శ 180 | హి.శ 255 | 75 | సమర్ ఖండ్ | దారిమీ |
| హి.శ 194 | హి.శ 256 | 62 | బుఖారా | బుఖారీ |
| హి.శ 202 | హి.శ 275 | 73 | బస్రా | అబూదావూద్ |
| హి.శ 204 | హి.శ 261 | 57 | నేషాపూర్ (ఖురాసాన్) | ముస్లిమ్ |
| హి.శ 209 | హి.శ 279 | 70 | తిర్మిజ్ | తిర్మిజీ |
| హి.శ 209 | హి.శ 273 | 64 | ఇరాక్ (ఖర్విన్) | ఇబ్నెమాజ |
| హి.శ 215 | హి.శ 303 | 88 | ఖురాసాన్ | నసాయి |
| హి.శ 305 | హి.శ 385 | 80 | బగ్దాద్ | దారె ఖుత్నీ |
| హి.శ 384 | హి.శ 458 | 74 | బైహాకీ (నేషాపూర్) | బైహాకీ |
| హి.శ 435 | హి.శ 516 | 81 | మరూ (తబ్రేజ్) | మిష్కాత్ |

ప్రముఖ హదీసు గ్రంధాలు ఇవి. ఇవే కాకుండా అనేక హదీసు పుస్తకాలు వ్రాయడం జరిగింది. హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ (రహ్మా) హి.శ (470-561), వయస్సు 91, నివాసం-బగ్దాద్, రచన-గనియతుత్తాలిబీన్, ఫుతూహుల్ గైబ్, ఫత్హె రబ్బాని.

హజ్రత్ షేఖ్ అబ్దుల్ ఖాదర్ జిలానీ (రహ్మాలై) తన పుస్తకం ఫుతూహుల్ గైబ్ లో చక్కని హితబోధ చేశారు: "ఖుర్ఆన్, హదీసులను మీ ఇమాములుగా చేసుకోండి. ఏకాగ్రతతో వాటిని పఠించండి. వాగ్వాదాలకు, సంశయాలకు గురికాకండి. కేవలం దైవ గ్రంథం, హదీసు లనే ఆచరించండి. ఖుర్ఆన్ తప్ప మరే గ్రంథమూ ఆచరణయోగ్యం కాదని భావించండి. మనం విధేయత చూపేందుకు ముహమ్మద్ (స)



తప్ప మరో మార్గదర్శకుడు లేడని భావించండి. ఎప్పుడూ ఖుర్ఆన్ హదీసుల పరిధిని దాటకండి. లేదంటే మనోకోరికలు, దురాలోచనలు మిమ్మల్ని రుజుమార్గం నుంచి తప్పిస్తాయి. గుర్తుంచుకోండి, మానవుడు దైవగ్రంధం, హదీసుల ప్రకారం ఆచరిస్తేనే ఔలియాఅల్లాహ్‌ల స్థానానికి చేరుకుంటారు.

## వ్యక్తి అనుకరణ నిర్వచనం

1. అనుసరణ కర్తకు ఇమామ్ చెప్పే మాటే ఆధారం. అతను స్వయంగా పరిశోధించలేడు. ఇమామ్ చేసిన పరిశోధనను పరిశీలించనూ లేడు. (ముస్లిమ్ అల్ సుబూత్ ముతఅబాయిా)

2. ప్రవక్తేతరుని (నబి లేదా ముజ్‌తహిద్) మాటను, ఆధారలను చూడకుండానే విశ్వసించడాన్ని "తఖ్‌లీద్ (అనుసరణ) అంటారు. (జమ్‌ఉల్ జవామి)

3. హజ్రత్ ముల్లా అలీ ఖారీ (రహ్మా) హనఫీ ఇలా పేర్కొంటు న్నారు: ప్రవక్తేతరులు (ఇమామ్) మాటను ఆధారాలు లేకుండా విశ్వసించడాన్ని "తక్లీద్ అంటారు. (షర్హు ఖసీద ఇమాలీ)

4. ఇమామ్ చెప్పిన మాటే అనుసరణ కర్తకు(ముఖల్లిద్‌కు) ఆధారం. ఈ సమస్యలోని ఆదేశం ఇదే అని ముఖల్లిద్ అనాలి. ఎందు కంటే నా ఇమామ్ అభిప్రాయం ఇదే. ఇమామ్ తెలిపిన అభిప్రాయమే నా దగ్గర సరైనది. (తౌజీహ్ తల్వీహ్)

5. ఇమామ్ మాట ముఖల్లిద్‌కు ఆధారం. (తౌజీహ్)

6. ఇమామ్ చెప్పిన మాట ప్రకారమే ఫత్వా ఇవ్వాలి. ఆచరించాలి. (దుర్రె ముఖ్తార్, మొదటి భాగం)

తక్లీద్ అంటే భావం ముఖల్లిద్ ఏ ఇమామ్‌ను అయితే అనుసరిస్తు న్నాడో అతని మాట ప్రకారమే నడచుకోవాలి. దాన్ని అన్వేషించడం,

https://teluguislam.net



ఆధారం చూపమని కోరడం తఖ్లీద్‌ను భంగపరచడం అవుతుంది. వేరే మాటలో చెప్పాలంటే తఖ్లీద్ అంటే ఆరాధన అవుతుంది. ప్రవక్తేతరుని మాటను షరీఅత్ (ఖుర్‌ఆన్, హదీస్) ఆధారాల్లేకుండానే షరీఅత్‌కు చెందినవని విశ్వసించడం ఆచరించడం.

## నాలుగో శతాబ్దం

వ్యక్తి అనుకరణ అనేది నాలుగో శతాబ్దంలో ప్రారంభమయింది. (అలాముల్ మౌఖయీన్, భాగం-1, పేజి-222)

తజ్‌కిరతుల్ హుఫ్ఫాజ్ 202వ పేజీలో ప్రవక్త (స) నుంచి మూడు తరాలు ఖైరుల్ ఖురూన్ వరకు అనుకరణ ప్రశస్తే లేదు. ఖైరుల్ ఖురూన్ తరువాత అనుకరణ మొదలయిందని చెప్పవచ్చు. నాలుగో శతాబ్దం నుంచి ఆరో శతాబ్దం వరకు ఈ క్రమం నెలకొని ఉంది.

సంవత్సరాల వారిగా ధర్మశాస్త్ర గ్రంధాల వివరాలను పేర్కొంటున్నాము.

## ఐదో శతాబ్దం

| పుస్తకం పేరు | రచన కాలం |
|---|---|
| 1. ఖుదూరి (ఫికాహ్ తొలి పుస్తకం) | హి.శ. 428 |
| 2. హిదాయ (ప్రామాణిక ఫికాహ్ పుస్తకం) | హి.శ. 593 |
| 3. ఖాజీ ఖాన్ | హి.శ. ఆరో శతాబ్దం |
| 4. ఫతావా అల్ వాహియ | హి.శ. ఆరో శతాబ్దం |
| 5. మున్యబ | హి.శ. ఏడవ శతాబ్దం |
| 6. ఖనియ | హి.శ. ఏడవ శతాబ్దం |
| 7. కన్‌జుల్ దఖాయఖ్ | హి.శ. 710 |
| 8. షర్‌హె వఖాయ | హి.శ. 745 |



| | |
|---|---|
| 9. నిహాయ | హి.శ. 8 శతాబ్దం |
| 10. ఇనాయ | హి.శ. 8వ శతాబ్దం |
| 11. తహ్‌తావీ | హి.శ. 8 వ శతాబ్దం |
| 12. జామిఉర్రమూజ్ | హి.శ. 8వ శతాబ్దం |
| 13. ఫతేహుల్ ఖదీర్ | హి.శ. 9వ శతాబ్దం |
| 14. బజాజియ | హి.శ. 9వ శతాబ్దం |
| 15. ఖులాస కీదాన్ | హి.శ. 9వ శతాబ్దం |
| 16. హల్‌య | హి.శ. 9వ శతాబ్దం |
| 17. బహ్‌రుర్రఖాయఖ్ | హి.శ. 10వ శతాబ్దం |
| 18. ఘనియ | హి.శ. 10వ శతాబ్దం |
| 19. తన్వీరుల్ అబ్సార్ | హి.శ. 10వ శతాబ్దం |
| 20. జఖీరతుల్ అఖ్బా | హి.శ. 10వ శతాబ్దం |
| 21. దుర్రె ముఖ్తార్ | హి.శ. 1011 |
| 22. ఫతావా ఖైరియ | హి.శ. 11వ శతాబ్దం |
| 23. ఫతావా ఆలమ్‌గిరీ | హి.శ. 1118 |
| 24. మాలా బదమన | హి.శ. 1225 |
| 25. బహిష్తీ జేవర్ | హి.శ. 1225 |
| 26. మురాఖిల్ ఫలాహ్ | హి.శ. 13వ శతాబ్దం |
| 27. అమతుల్ ర ఆయత్ | హి.శ. 13వ శతాబ్దం |

పైన పేర్కొన్న ఫిఖాహ్ పుస్తకాలే కాకుండా ఇంకా ఉన్నాయి.

https://teluguislam.net



## ఏడవ శతాబ్దం

హి.శ 7లో తొలిసారి (ఇమామ్‌లతో సంబంధం "నిస్‌బతె అయిమ్మ) నిర్ణయించడం జరిగింది. మెల్లమెల్లగా ముఖల్లిద్‌ల సంఖ్య పెరుగుతూ పోయింది. రాజులు కూడా అనుసరణ వైపే మొగ్గు చూపారు. ప్రతి రాజు తన భావజాలానికి సారూప్యత కల ఖాజీని తన ఆస్థానంలో నియమించుకోసాగాడు. ప్రతి వర్గం తమ తమ అభిమతాన్ని వృద్ధి పరచుకుంటూ పోయింది. ఒకరిపైఒకరు ఆధిక్యత ప్రదర్శించేందుకు పన్నాగాలు పన్నేస్థాయికి చేరుకున్నారు. చివరికి షాహ్ బీబర్స్ హి.శ 665లో ఈజిప్టు మరియు కైరోలో నాలుగు వర్గాల నలుగురు ఖాజీలు హనఫీ (రహ్మా), మాలికీ (రహ్మా), షాఫయీ (రహ్మా), హంబలీ రహ్మాలను నియమించాడు. ఇదే సాంప్రదాయం అమలులో ఉండేది. దీనికి అధికారికంగా అంగీకరించడం జరిగింది. ఇలా రాజుల ఒత్తిడితో కొత్త ఆవిష్కరణ ఇస్లామ్‌లో ప్రవేశించింది.

ఒక్క ఇస్లామ్ ధర్మం నాలుగు ముక్కలయింది. ఇది ఏడో శతాబ్దం నుంచి ప్రారంభమయింది. 8వ శతాబ్దంలోనూ ఈ సాంప్రదాయం కొనసాగింది.

## 9వ శతాబ్దం

కాబా గృహంలో 4 ముసల్లాలు ఏర్పాటు చేయడం జరిగింది. కనుక 9వ శతాబ్దం ప్రారంభకాలంలో చరాక్స రాజు ఫరాఖ్ బిన్ బఖూఖ్ కాబా గృహ ప్రాంగణంలో ఇబ్రాహీమీ ముసల్లాతో పాటు నూతనావిష్కరణలైన నాలుగు ముసల్లాలు హనఫీ (రహ్మా), మాలికీ (రహ్మా), షాఫయీ (రహ్మా), హంబలీ రహ్మాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తరువాత ఈ నాలుగు ముసల్లాల వ్యవహారం కూడా ధర్మంలో భాగంగా పరిగణించడం మొదలయింది. (అల్లామ షౌకాని ఇలా అంటారు: ఆ నాటి పండితులు దీనిని తీవ్రంగా ఖండించారు.) (అల్ ఇర్షాద్, పేజి-58)



ఈ నూతనావిష్కరణలైన నాలుగు ముసల్లాలు 9వ శతాబ్దం నుంచి 13వ శతాబ్దం వరకు కొనసాగాయి.

## 14వ శతాబ్దం

నాలుగు ముసల్లాలు (నిస్‌బతె అయిమ్మ) రద్దు చేయబడ్డాయి. సౌదీ ప్రభుత్వ వ్యవస్థాపకుడు షాహ్ అబ్దుల్ అజీజ్ హి.శ 1343లో ఈ వ్యవస్థను రద్దు చేసి మొదట్లో ఉన్న కేవలం ఒక్క ఇబ్రాహీమీ ముసల్లా వ్యవస్థనే తిరిగి ప్రారంభించాడు. అది కొనసాగుతూ నేటి వరకు అలాగే ఉంది. ఈ ముసల్లా ద్వారానే అన్ని నమాజులు జరుగుతున్నాయి. అల్‌హమ్దులిల్లాహి అలా జాలిక్.

మేము ప్రాథమికంగా సంవత్సరాల వారిగా అన్ని రకాల వివరాలను అందించాము. ఈ సత్యాన్ని తెలుసుకున్న తరువాత న్యాయమైన విషయం ఏమిటంటే, ఖుర్‌ఆన్, హదీసుల ప్రకారం ఆచరించడాన్నే తప్పనిసరిగా చేసుకోవాలి. ఎందుకంటే పరలోక సాఫల్యం దీని మీదే ఆధారపడి ఉంది. జీవితంలోని ప్రతి రంగంలో అల్లాహ్ ఆదేశం ఏమిటి? మన ప్రవక్త (స) ఆదేశం ఏమిటి? ఆయన ఎలా ఆచరించి చూపించారు? దీన్ని దృష్టింలో ఉంచుకుని ఆచరించాలి. ఇలాంటి ఆచరణే స్వర్గానికి చేరుస్తుంది. ఏదో ఒక రోజు స్వర్గంలో ప్రవేశిస్తారు.

https://teluguislam.net



# కార్యాచరణ

## దైవాదేశాలు (ఖుర్‌ఆన్)

لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ (سورة الأحزاب آية ٢١)

1. "నిశ్చయంగానే అల్లాహ్ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉండినది. (సూరె అహ్‌జాబ్-21)

అల్లాహ్‌ను మరియు ప్రళయదినాన్ని విశ్వసిస్తేనే. ప్రవక్త (స)కు విధేయత చూపాలని ఖుర్‌ఆన్‌లో పదేపదే పేర్కొనడం జరిగింది.

مَنْ يُطِعِ الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللَّهَ (سورة النساء آية ٨٠)

2. ప్రవక్తకు విధేయత చూపినవాడు వాస్తవంగా అల్లాహ్‌కు విధేయత చూపినట్లే. (నిసా-80)

ప్రవక్త (స)కు విధేయత చూపడమే తనకు విధేయత చూపడమని చెప్పి అల్లాహ్ మన జీవితాలకు మార్గదర్శనం చేశాడు. ఇది అల్లాహ్ గొప్ప ఉపకారం. ఈ ఉపకారానికి గాను మనం ఎంత కృతజ్ఞతలు తెలుపుకున్నా తక్కువే.

فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا
يَجِدُوا فِي أَنْفُسِهِمْ حَرَجًا مِمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا (سورة النساء آية ٦٥)

3. "ముహమ్మద్! నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయనిర్ణేతగా స్వీకరించనంత వరకు, ఇంకా నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనస్సులలో కూడా ఏమాత్రం సంకోచం లేకుండా దానిని యథాతథంగా శిరసా వహించనంత వరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు. (సూరె నిసా:65)



يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا ادْخُلُوا فِي السِّلْمِ كَافَّةً وَلَا تَتَّبِعُوا خُطُوَاتِ
الشَّيْطَانِ ۚ إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُبِينٌ (سورة البقرة آية ٢٠٨)

4. "విశ్వసించిన ప్రజలారా! పూర్తిగా ఇస్లామ్‌లో ప్రవేశించండి. షైతాను అడుగు జాడలు త్రొక్కకండి. అతడు మీకు బహిరంగ శత్రువు. (సూరె బఖర-208)

قُلْ إِنْ كُنْتُمْ تُحِبُّونَ اللَّهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللَّهُ وَيَغْفِرْ لَكُمْ
ذُنُوبَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ (سورة آل عمران آية ٣١)

5. "మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు. (సూరె ఆలి ఇమ్రాన్: 31)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَأُولِي الْأَمْرِ
مِنْكُمْ ۖ فَإِنْ تَنَازَعْتُمْ فِي شَيْءٍ فَرُدُّوهُ إِلَى اللَّهِ وَالرَّسُولِ إِنْ كُنْتُمْ
تُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ (سورة النساء آية ٥٩)

6. విశ్వసించిన ప్రజలారా! విధేయత చూపండి అల్లాహ్‌కు, విధేయత చూపండి ప్రవక్తకు, మీలో అధికారం అప్పగించబడిన పెద్దలకు. మీ మధ్య ఏ విషయంలోనైనా వివాదం తలెత్తితే దాన్ని అల్లాహ్‌కు, ప్రవక్తకు నివేదించండి. మీరు నిజంగానే అల్లాహ్ మీద అంతిమ దినం మీదా విశ్వాసం కలవారే అయితే. (సూరె నిసా: 59)

وَأَطِيعُوا اللَّهَ وَرَسُولَهُ وَلَا تَنَازَعُوا فَتَفْشَلُوا وَتَذْهَبَ رِيحُكُمْ

7. "అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. పరస్పరం కలహించుకోకండి. అలా జరిగితే మీలో బలహీనత ప్రవేశిస్తుంది. మీ శక్తి సన్నగిల్లుతుంది. (సూరె అన్ఫాల్: 46)